# నిరీక్షణ

"నాకేమన్నా...?", ఆమే అడిగింది. ఆ అడగడంలో నిరాశ, సంకోచం, యెదురుచూపు, ఆతృత, బిడియం అన్నీ ధ్వనించాయి చంద్రికుమార్‌కు.

"ఏమీ లేవే!"అన్నాడు. ఆమె వెళ్ళిపోయింది. నిలు వెత్తున ఉన్న అజంతా విగ్రహం అకస్మాత్తుగా ప్రాణంవచ్చి నడిచి వెళ్ళిపోతున్నంత ఆశ్చర్యం కలిగి, వింతగా ఆ స్త్రీని పరీక్షించ సాగాడు.

'దేనికోసం యెదురు చూస్తోందో!' అనుకుని మళ్ళీ తన పనిలో నిమగ్నుడయ్యాడు.

చంద్రికుమార్ ఆ వూరికి పోస్టుమాస్టరుగా వచ్చి రెండు నెల్లయింది,

అది బ్రాంచ్ పోస్టాఫీసు. అందుకని పోస్టుమెన్ వుండ రు. అతనే అన్నీని; ఉత్తరాలు పంచడం, సార్టింగూ, కట్ట కట్టడం అంతా.

గ్రామస్తులంతా టైముకు వాళ్ళే వచ్చి—సాధారణం గా—యెవరి ఉత్తరాలు వాళ్ళు తీసుకు పోతుంటారు. దాని వల్ల అతని బరువు కొంత తగ్గుతోంది. మిగతా ఒకటి రెండు త్తరాలు అతనే వీలున్నప్పుడు పంచుతాడు. వాళ్లు నిరక్షరా స్యులైతే ఉత్తరం చదివే బాధ్యతా, ఒక్కోసారి జవాబురాసే సహాయతా అతనిపైననే పడుతాయి.

చంద్రికుమార్ మహానెమ్మదస్తుడు. తియ్యగా మాటా

ష్టం యెరుగును. అందుకనే త్వరలోనే అందరికి హితుడై, తలలో నాలుకైనట్లు మెలగసాగాడు.

సాయంత్రం వేళలందు నలుగురికీ వార్తా పత్రికలు చదివి వినిపించడం అతని నిత్య కృత్యాల్లో మరొకటి.

ఇంతైనా అతని జీతం పదిహేను రూపాయలే! పేరు మాత్రం పోస్టుమాస్టరు! పోస్టల్ రన్నర్‌కు యెనభై వరకూ జీతం ఉంటుందట!

టపా కట్టి వెయ్యడం అయ్యాక ఆవేళ పోస్టులో వచ్చిన దినపత్రిక తీసి చదువుకోసాగాడు. కాని దృష్టి పేపరు మీదఉన్నా, అతని మనసు మళ్ళా ఆ స్త్రీ మీదికి మళ్లింది.

రోజూ వేళకువచ్చి అడుగుతుంది. అదే ప్రశ్న! అతను 'ఏమీ రాలే' దంటాడు. మౌనంగా గృహోన్ముఖురాలై వెళ్లిపోతుంది.

పాపం, యెందుకో ఆ నిరీక్షణ?

చంద్రికుమార్‌కు ఏమీ తోచలేదు.

చాలాసార్లు అనుకున్నాడు నిలబెట్టి కారణం అడుగుదామా? అని. కాని అడగడానికి వలనుపడలేదు. ధైర్యం కలుగలేదు; ఏమనుకుంటుందో? అని భయం. అతను సహజంగా బిడియ మనస్కుడు. అందులో ఆడవాళ్లంటే మరీ భయం. భయమంటే కొడతారనీ, తిడతారనీ కాదు; తను వాళ్ళాతుర్యాన్ని పరిరక్షించడంలో విఫలుడైతే వాళ్లెక్కడ విముఖత్వం పొందుతారో? నని. అంతే! అందుకే సంకోచించే వాడు.

ఆమె మధ్య వయస్కురాలు. ఉత్తమ కులానికి చెందింది కాకపోయినా మనిషి శుభ్రంగా ఉండడంవల్లా

మంచి ఆకర్షణ కలిగివుంది. చామన ఛాయగా వుంటుంది. మొహం అజంతా శిల్పాన్ని గుర్తుకు తెస్తుంది.

ఆమె వ్యక్తిగత ఆకర్షణకంటె, ఆ అంతులేని నిరీక్షణే చంద్రకుమార్‌ను ఆకర్షించింది.

ఇదివరకటి పోస్టుమాస్టర్ అతనికి చార్జి ఇచ్చేటప్పుడు చెప్పాడు, ఆవిడ ఈ విధంగా గత రెండు సంవత్సరాల నుండి వస్తోందని. కారణం అతనూ చెప్పలేదు.

పాపం, భర్త దూరదేశాల్లో, యే మిలటరీలోనో చిక్కుకున్నాడేమో? అతని నుండి ప్రేమలేఖల కోసం ఎదురు చూస్తోందేమో? అదే నిజమై ఉంటుంది. నిజంగా ఆడవాళ్ళంత ప్రేమైకజీవులు యెవరూ వుండరు? వాళ్ళు ప్రేమ దేవతకు, పూజారులకు కూడా దాసులవుతారు; పురుషులే, నీచంగా, వాళ్ళ హృదయౌన్నత్యాన్ని గమనించకుండా, హీనంగా చూసి, హింసిస్తారు. స్త్రీలే అసలైన ప్రేమ దేవతా మూర్తులు!

అతనికి ఆ స్త్రీని ఇలా విడిచి పోయిన భర్తపైన ఎడతెగని కోపం వచ్చింది. ఎన్నో శాపనార్థాలు పెట్టాడు,

'రేపు అడిగేస్తాను. వాడి అంతు కనుక్కునేందుకు సహాయపడి, ఆవిడజీవితాన్ని సుఖమయం చేస్తాను' అని నిర్ణయించుకున్నాడు.

అనుకున్న ముహూర్తం రానే వచ్చింది! రోజూవలెనే ఆవిడొచ్చి, తలొంచుకుని,

"నాకేమన్నా...?" అంది.

"లేదు కానీ..." అన్నాడు, ఏదో చెప్పేవాడిలాఅతను.

విశాల నేత్రాలతో ఒకసారి, 'చెప్పండి' అన్నట్టు వీక్షించింది.

"నా అనవసర ప్రశ్నను క్షమిస్తారనే ఉద్దేశంతోనే అడుగుతున్నా. మీరు మరోలా భావించకండి! మీరు నిరీక్షించేది దేనికోసమో, దయఉంచి, చెప్పగలరా?" అన్నాడు తూచి తూచి.

ఆవిడ:- "ఆఁ! ఏమీ లేదండీ! రెండేళ్ల క్రితం జరిగిన ఎలక్షన్లలో ఓటు వేస్తే మనియార్డరు పంపుతామని చెప్పారు; అందుకని" అంది నిస్సంకోచంగా.

చంద్రకుమార్ 'ఏ చంద్రలోకం నుండో కింద పడుతున్నానా?' అనుకోసాగాడు.

## వెలుగు నీడలు

బాగా చలివేస్తున్నా, చీకటితోనే లేచి స్టౌ వెలిగిస్తాడు జయరావు. ఆ వేళనించి అతనికి ఓ వారం వరకు నైట్ షిప్టు. పగలంతా శుభ్రంగా విశ్రాంతి తీసుకోవొచ్చు నను కుంటాడు.

కాఫీ పూర్తి కాకుండానే స్టౌ కిరసనాయిల్‌కు నోరు చాపుతుంది. ముందు దాని తృప్తి తీరుస్తూ 'యుద్ధమైపోయిం దిలే!' అనుకొంటాడు, తను కిరసనాయిల్ కోసరం పడిన బాధ తల్చుకొని. పంచదార టిన్ కూడా బోసి నోరేసిందే మోనని భయపడతాడు. కాని ఫ్యాక్టరీ స్టోర్సు ధర్మమా అని అంతవని తటస్థించదు.